గిరిజనులకు తప్పని తాగునీటికష్టాలు

వానకాలంలోనూ గిరిజనులకు నీటి కష్టాలు తప్పలేదు. పది హేను రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం మెడకుంద్యా తండాలోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కిలో మీటరు దూరంలోని చెరువు నుంచి తాగేందుకు నీటిని తెచ్చుకుంటున్నారు. చెరువు నీటిని వాడటం వల్ల పిల్ల లకు వాంతులు, విరేచనాలు, విషజ్వరాలు సోకుతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు.
– వట్‌పల్లి

పట్టాల మధ్యలో మృత్యుంజయురాలు

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండ లంలోని ఓ తండాకు చెందిన గిరిజన మహిళ ఆదివారం సాయంత్రం పనులు ముగించుకుని ఇంటికి వెళ్తు న్నది. నవంద్గి (బషీరాబాద్) రైల్వేస్టే షన్ సమీపంలో పట్టాలు దాటుతుం డగా.. వేగంగా గూడ్స్ రైలు దూసుకొ చ్చింది. దీంతో గమనించిన ఆమె ధైర్యం చేసి పట్టాల మధ్యలో పడుకు న్నది. రైలు వెళ్లిపోయాక పైకి లేచింది. దీంతో అక్కడ ఉన్న వారు ఆమె ధైర్యాన్ని మెచ్చుకున్నారు.
– బషీరాబాద్

మాట్లాడుతున్న బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెంచాలి

బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

చిక్కడపల్లి, ఆగస్టు 25 : మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఆది వారం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.వెయ్యి వేతనం 3వేలకు పెంచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో వంట కార్మి కులకు 10వేలు ఇస్తామని మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న రేవంత్‌రెడ్డి అమలుచేయ కుండా మోసగించారని మండిపడ్డారు. ధర్నాకు మల్కాజిగిరి ఎంపీ ఈటల మద్దతు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు హన్మాండ్లుచారి, ప్రధాన కార్యదర్శి బాబాయి, భా రతి, సంతోష, మంజుల, శేషన్న పాల్గొన్నారు.

మున్నూరుకాపుల మౌనదీక్ష

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి జనాభా ప్రతిపాదిక తమకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని మున్నూరు కాపు కుల స్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలకేంద్రంలోని మున్నూరుకాపు సంఘ భవనంలో ఆదివారం మౌనదీక్ష చేపట్టారు.
– మద్నూర్

డెంగ్యూతో యువకుడి మృతి

విషజ్వరంతో చిన్నారి..

రామారెడ్డి/కొత్తగూడ, ఆగస్టు 25: రాష్ట్రంలో డెంగ్యూ, విషజ్వరాల బారిన పడి ప్రజలు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. ఆదివారం డెంగ్యూతో యువ కుడు, విషజ్వరంతో చిన్నారి మృతిచెం దారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌కు చెందిన చిలుక నరేశ్(28) ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అతడికి మూడ్రోజుల క్రితం జ్వరం రావడంతో కామారెడ్డిలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్చారు. పరిస్థితి విషమించగా హైదరా బాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొం దుతూ ఆదివారం మృతిచెందాడు. మహ బూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం హనుమాన్‌తండాకు చెందిన భూక్యా రాజేందర్-సంధ్య దంపతుల కూతురు రూప(18 నెలలు)కు ఐదురోజుల క్రితం జ్వరం రావడంతో నర్సంపేటలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుం డగా మృతి చెందింది.

అమెరికాలో సూర్యాపేట జిల్లా వాసి మృతి

సూర్యాపేట, ఆగస్టు 25(ఆత్మ కూర్.ఎస్) : సూర్యాపేట జిల్లా ఆత్మ కూర్.ఎస్ మండలం పాతర్లపహాడ్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ (39) అమెరికా లోని స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ప్రవీణ్ ఐదేండ్ల క్రితం టీచర్‌గా అమెరికా వెళ్లాడు. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 8 గంటలకు ప్రవీ ణ్‌కుమార్ సమీపంలోని స్విమ్మింగ్ పూల్‌కు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో మునిగి మృతి చెందినట్టు అతడి భార్య కుటుంబ సభ్యులకు తెలిపింది.

నల్లగొండ దవాఖానలో మరో దారుణం

- డాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రసవంలోనే శిశువు మృతి!
- ప్రైవేట్‌కు తరలిస్తుండగా అడ్డగించి ప్రసవం చేసిన వైద్యులు
- డాక్టర్లు, నర్సుల నిర్లక్ష్యమేనంటూ బాధితుల ఆందోళన
- కుర్చీలో గర్భిణి ప్రసవం ఘటన మరువక ముందే..

మీడియాతో మాట్లాడుతున్న బాధితురాలు శ్రీలత భర్త రాజు

రామగిరి, ఆగస్టు 25 : నల్లగొండ జిల్లా కేంద్ర దవాఖానలో మరో దారుణ ఘటన చోటుచేసుకు న్నది. కుర్చీలో గర్భిణి ప్రసవం జరిగిన విషయం మరువకముందే వైద్యులు, సిబ్బంది నిర్వాకంతో మరో మహిళ గర్భంలోనే శిశువు మృతిచెందింది. శ్రీలత భర్త రాజు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండలం గారకుంట పాలేనికి చెందిన చెరుకుపల్లి శ్రీలతను ప్రసవం కోసం కుటుంబ సభ్యులు శుక్రవారం నల్ల గొండలోని మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తీసు కొచ్చారు. శనివారం సాయంత్రం 6 గంటల వరకు వైద్యులు పట్టించుకోకపోవడంతో ఆందో ళన చెందిన బాధితులు ప్రైవేట్ దవాఖానకు తీసు కెళ్తుండగా సిబ్బంది, డ్యూటీ డాక్టర్ అడ్డగించారు. హడావిడిగా రాత్రి ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తుండగానే మగ శిశువు గర్భంలోనే మృతిచెందింది. సకాలంలో వైద్యం అందకపోవ డంతోనే శిశువు చనిపోయినట్టు బాధితులు ఆరో పిస్తూ ఆందోళనకు దిగారు. శిశువు శరీరంపై గాయాలున్నాయని, వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందినట్టు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. గురువారం ఇదే దవాఖానలో 'కుర్చీలోనే ప్రసవం' ఘటనకు సంబంధించి అదనపు కలెక్టర్ పూర్ణచందర్ సంబంధిత డాక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దాంతో శనివారం డాక్టర్లు మూకుమ్మడిగా సెలవులు పెట్టడంతో వైద్య సేవలు కొనసాగలేదు. ఈ క్రమంలోనే శ్రీలత మాతాశిశు సంరక్షణ కేంద్రానికి రావడం.. సరైన సమయంలో వైద్యం అందక పోవడం, ఆపరేషన్ చేస్తున్న క్రమంలో శిశువు మృతి చెందడంతో ఈ దవాఖాన పేరు మరోమారు చర్చల్లోకి ఎక్కింది. రాత్రి నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, దవా ఖాన ఎదుట ధర్నాకు దిగారు.

బాలికపై బాలుడి లైంగికదాడి

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 25 : 16 ఏండ్ల బాలుడు.. 13ఏండ్ల బాలికపై లైంగిక దాడికి పాల్ప డ్డాడు. ఈ ఘటన కుమ్రంభీం జిల్లా కేంద్రంలో ఆదివారం ఆలస్యంగా వెలుగుచూసింది. డీఎస్పీ సదయ్య కథనం ప్రకారం.. ఆసిఫాబాద్‌కు చెందిన ఓ బాలుడు మత్తు పదార్థాలకు బానిసయ్యాడు. ఈ క్రమంలో ఓ బాలికతో స్నేహం చేసి ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. ఇటీవల వీడియోకాల్ చేసి నగ్నంగా కన్పిస్తూ మాట్లాడాలని కోరాడు. మొదట ఒప్పుకోని ఆ బాలిక తర్వాత అంగీకరించింది. ఆమె ఫోన్‌లో నగ్నంగా కన్పించగా స్క్రీన్ షాట్స్ తీశాడు. తరువాత ఆ ఫొటోలు చూపించి బ్లాక్‌మె యిల్ చేసి లైంగికదాడి చేశాడు. విషయం తెలుసు కున్న బాలిక తండ్రి 23న పోలీసులకు ఫిర్యాదు చేయగా, అతడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్, ఇన్ చార్జి జువెనైల్ జస్టిస్ బోర్డు ఆసిఫాబాద్ కోర్టు ఎదుట హాజరుపర్చారు.

గడ్డి మందు తాగిన యువకుడు మృతి

భిక్కనూరు, ఆగస్టు 25 : అప్పుల బాధతో గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందాడని ఎస్సై సాయికుమార్ తెలి పారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన కైరంకొండ లింగం(29) ఈ నెల 5వ తేదీన పొలానికి నీళ్లు పారించేందుకు వెళ్లాడు. అక్కడ గుర్తు తెలియని గడ్డి మందుతాగి ఇంటికి వచ్చాడు. అప్పులు ఎక్కువయ్యాయని, అందుకే గడ్డిమందు తాగి నట్లు కుటుంబ సభ్యులకు తెలిపాడు. వెంటనే కామారెడ్డిలోని ప్రైవేట్ దవా ఖానకు తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఎల్లారెడ్డిపేటలోని దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శని వారం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రెండు ఇండ్లల్లో చోరీకి యత్నం

వివరాలు సేకరిస్తున్న పోలీసులు

నస్రుల్లాబాద్, ఆగస్టు 25 : బీర్కూర్‌లోని రెండు ఇండ్లల్లో దొంగలు చోరీకి యత్నించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీర్కూర్‌కు చెందిన చుంచు రాము నాలుగు రోజుల క్రితం పనిపై జోగిపేట్‌కు వెళ్లగా, రామ లక్ష్మి నాలుగు నెలల క్రితం కర్ణాటకకు వెళ్లింది. గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి ఇంటి తలుపులు పగులగొడుతుండగా పక్కిన ఇంటి వారు కేకలు వేశారు. దీంతో దుండగులు పారిపోయినట్లు తెలిపారు. ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించినట్లు పోలీసులు తెలిపారు.

చెరువులోకి దూసుకెళ్లిన కారు

నస్రుల్లాబాద్, ఆగస్టు 25 : బీర్కూర్ శివారులో ఉన్న చెరువులోకి కారు దూసుకెళ్లిన ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. బీర్కూర్‌కు చెందిన వేణు శనివారం రాత్రి వర్ని గ్రామానికి వెళ్తుండగా ఎల్లన్నకుంట చెరువు వద్ద గుర్తు తెలియని జంతువు అడ్డుగా వచ్చింది. దానిని తప్పిం చబోయి చెరువులోకి దూసుకెళ్లింది. కారులో ఉన్న వ్యక్తి డోరు తీసుకుని తన ప్రాణాలు కాపాడుకున్నాడు.

బావమరిది చెవి కొరికిన బావ

- తెగిన చెవిముక్కను పట్టుకుని దవాఖానకు..
- నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలో ఘటన

ధర్పల్లి, ఆగస్టు 25 : భార్యాభర్తల మధ్య జరిగిన గొడవలో అడ్డువచ్చిన బావమరిది చెవిని బావ కొరకడంతో కొద్దిభాగం తెగిపోయింది. ఈ ఘటన ధర్పల్లి మండలంలోని ధనంబాండ తండాలో శనివారం చోటుచే సుకుంది. ఎస్సై జి.రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు.. ధనంబాండ తండాకు చెందిన శేఖర్‌కు అదే తండాకు చెందిన గుగులోత్ సుజితతో వివాహమైంది. కొన్నిరోజులుగా భర్తతో గొడవ జరుగుతుండడతో అదే తండాలోని ఆమె తల్లిగారింటికి వెళ్లింది. శనివారం సాయంత్రం శేఖర్ అత్తారింటికి వెళ్లి గొడవకు దిగి భార్య చేతిని కొరికాడు. అడ్డు వచ్చిన బావ మరిది బహుదూర్(17) చెవిని సైతం కొరకడంతో కొద్దిభాగం తెగి కింద పడిపోయింది. దీంతో తెగిపోయిన చెవి భాగాన్ని పట్టుకొని దవాఖానకు వెళ్లగా.. అతికించడం వీలుకాదని వైద్యులు తెలిపారు. దాడికి పాల్పడిన శేఖర్‌పై ఫిర్యాదు అందినట్లు ఎస్సై తెలిపారు.

నత్తనడకన 'కొలతలు'

- భూమి కొలతల శాఖలో సిబ్బంది కొరత
- సర్వే కోసం పెండింగ్‌లో 383 దరఖాస్తులు
- రెండు మండలాలకు ఒకే సర్వేయర్
- జాప్యంతో ఇబ్బందుల్లో రైతులు..
- చేతులెత్తేసిన అధికారులు

బాన్సువాడ, ఆగస్టు 25 : జిల్లాలోని భూమి కొలతల శాఖలో సిబ్బంది కొరత వేధిస్తోంది. 21 మండలాలకు 11 మంది సర్వేయర్లు మాత్రమే ఉన్నారు. దీంతో పూర్తిస్థాయిలో భూములను సర్వే చేసేవారు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఏడాది కాలంగా రైతులు తమ భూములను కొలతలు చేయించుకోవాలని దరఖా స్తులు చేసుకు న్నా.. రెండు మండలాలకు ఒకే సర్వేయర్ ఉండడంతో భూముల కొలతలు సజావుగా సాగడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుదీర్ఘ కాలంగా తాము దరఖాస్తులు చేసుకున్నా అధికారులు రాకపోవ డంతో సర్వే పనులు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. వేసవికాలంలో భూములను కొలతలు చేయించుకోవాలని మీ సేవలో దరఖాస్తు చేసు కున్నా రు. చివరికి సర్వే అధికారులు రాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో ఏడాది నుంచి వచ్చిన దరఖాస్తుల్లో సుమారు 383 పెండింగ్‌లో ఉండడం గమనార్హం.

గ్రామస్థాయిలో సిబ్బంది కొరత

భూమి కొలతల కోసం దరఖాస్తు చేసుకున్న రైతు చుట్టు పక్కల భూములు ఉన్న రైతులకు నోటీసులు జారీ చేయాల్సి ఉంటుంది. వారందరి పొలాల కొల తలు తీసుకోవాలంటే అందరూ రైతులు ఉండాల్సిన పరిస్థితి. గ్రామంలోని రైతుభూమిని కొలవాలంటే గ్రామస్థాయి సిబ్బంది అవసరం. చుట్టుపక్కల రైతులకు నోటీసులు అందజేయడంతోపాటు కొలతలు తీసే సమ యంలో సర్వేయర్‌కు చేదోడు వాదోడుగా ఒకరు ఉండా లి. కానీ గ్రామాల్లో వీఆర్ఏ, వీఆర్వో, కామ్‌దార్లను వివిధ శాఖల్లో భర్తీ చేయడంతో సిబ్బంది లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు, రైతు లు చెబుతున్నారు. మండలాల వారీగా సర్వేయర్ల కొరత కూడా వేధిస్తున్నది. రైతులు తమ భూమిని కొలతలు చేయాలని ప్రభుత్వానికి ఫీజు చెల్లించినా వేచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వేకు అధికారు లు ఎప్పుడు వస్తారని అడిగితే 'మీ కన్నా ముందు చాలా మందివి సర్వే చేయాల్సి ఉందని' అధికారుల నుంచి సమాధానం వస్తోందని రైతులు వాపోతున్నారు. కామారెడ్డి జిల్లాలో 12 మంది డిప్యూటీ సర్వేయర్లు, సర్వేయర్లు ఉండగా.. డోంగ్లీ, మహ్మద్‌నగర్ మండలాలకు ఐకేపీ నుంచి సిబ్బందిని నియమించారు. భూమిని కొలతలు చేసేం దుకు ప్రభుత్వానికి డబ్బులు చెల్లించినా ప్రయోజనం లేకపోవడంతో ప్రైవేట్ సర్వేయర్లను ఆశ్రయించి వేలాది రూపాయలు చెల్లించాల్సి వస్తోందని రైతులు చెబుతు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం భూమి కొలతల శాఖలో పూర్తిస్థాయిలో సిబ్బందిని భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

గ్రామస్థాయిలో సిబ్బంది లేక ఇబ్బందులు ..

రైతుల నుంచి దరఖాస్తులు రాగానే.. ఎప్పటికప్పుడు సర్వే జరిగేలా చర్యలు తీసుకుంటున్నం. ముఖ్యంగా రైతు పంట పొలం చుట్టూ ఉన్న రైతులకు నోటీసులు జారీ చేయాల్సి ఉంటుంది. వారికి నోటీస్ జారీ చేయాలంటే గ్రామంలో వీఆర్ఏలు, కామ్‌దార్లు లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఒక్కోసారి సర్వేయర్ గ్రామానికి వెళ్లినా తమకు నోటీసులు రాలేవని చెప్పడంతో వెనక్కి వచ్చిన సందర్భాలు ఉన్నాయి. కనీసం కొలతలు తీసుకునేప్పుడు సాయం అందించేవారు కూడా అందుబాటులో ఉండడంలేదు.

– శ్రీనివాస్, ఏడీ, ల్యాండ్ అండ్ రికార్డ్ ఏ

పంజా విసురుతున్న విష జ్వరాలు

- డెంగీ, మలేరియా రాకుండా చర్యలు తీసుకోవాలి
- విష జ్వరాలపై అవగాహన కల్పించని వైద్య సిబ్బంది

బీబీపేట్, ఆగస్టు 25 : విష జ్వరాలు పంజా విస్తురుతున్నా వైద్య సిబ్బంది మాత్రం పట్టించుకోవడం లేదు. బీబీపేటతో పాటు మాందాపూర్, యాడారం, తుజాల్‌పూర్, ఉప్పర్ పల్లి, మల్కాపూర్ తదితర గ్రామాల్లో వ్యాధులు ప్రబలడం తో చిన్నారులు, వృద్ధులు, రైతులు అవస్థలు పడుతున్నారు. డెంగీ, మలేరియా రాకముందే వైద్య సిబ్బంది చర్యలు తీసు కోవాలని ప్రజలు వేడుకుంటున్నారు. ప్రతి గ్రామంలో ఏఎ న్ఎం, ఆశ వర్కర్లు ఇతర వైద్య సిబ్బంది ప్రతిరోజూ ఇంటిం టికీ వెళ్లి ప్రజలకు వ్యాధులు, దోమల నివారణపై అవగా హన కల్పిస్తే విష జ్వరాలు రాకుండా ఉంటాయని ప్రజలు అంటున్నారు. మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో వైద్య సిబ్బంది వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రేపు వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష

బాన్సువాడ, ఆగస్టు 25 : రుణమా ఫీపై ఉమ్మడి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, ఏపోలు, ఏఈవోలతో సమీక్ష నిర్వహించనున్నట్లు వ్యవ సాయ శాఖ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి తెలి పారు. బాన్సువాడలోని ఎమ్మెల్యే స్వగృహంలో మంగళవారం సమీక్ష నిర్వహించనున్న సమీక్షకు అధికా రులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

అ'పూర్వ' సమ్మేళనం

కామారెడ్డి, ఆగస్టు 25 : జిల్లా కేంద్రం లోని జడ్పీహెచ్ఎస్ హనుమాన్ మందిర్ స్కూల్‌లో పదో తరగతి 1990-91 బ్యాచ్ విద్యార్థులు స్థానిక ప్రైవేట్ హోట ల్‌లో ఆదివారం ఆత్మీయ సమేళనం నిర్వ హించారు. 34 ఏండ్ల తర్వాత కలుసుకు న్నారు. విద్య నేర్పిన గురువులను సత్క రించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR వెక్టైస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR పెప్టవన్ ప్లేమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
SVC శివశక్తి ఎ/సి - కాప్రా
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
Cinepolis సుధ - శాలిబండ
INOX ఏవాక్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మల్కీనాగూడ
INOX ఎం.ఎమ్.మాల్ - కాచిగూడ
INOX పత్నవెక్స్ మాల్ - కూడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
INOX PRISM మాల్ - గచ్చిబౌలి
మీరజ్ సినిమాస్ - బిల్‌ముఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిఏల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మినరసింహా - మియాపూర్
AMR ఎఎంఆర్ - మౌలాలి
MOVIETIME ప్లాజమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్
MOVIETIME ప్లాజమ్ - గచ్చిబౌలి
SVC సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
SVC గణేష్ ఎ/సి - శంషాబాద్
SVC ముకుంద్ ఎ/సి - మేడ్చల్
SVC శ్రీకృష్ణ & ఇంద్రనాగేంద్ర - కర్నూల్
తారకరామ - కాచిగూడ
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN పీవీఆర్ స్క్వేర్ - ఉప్పల్
ASIAN ఎం.జె.ఆర్ - నారాపల్లి
GPI జీపీఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
Asian Cine పీవీఆర్ మార్ట్ - ఆర్.సి.పురం
ASIAN అపర్ణ పినిమాస్ - వల్లగడ్డ
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
JP జెపీ ఎ/సి - చందానగర్
AMB ఏఎంబి ఎ/సి - గచ్చిబౌలి
AMB ఏఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MAYFLY విజయలక్ష్మి - ఎల్‌బినగర్
TIVOLI వివోలి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - బిల్‌ముఖ్‌నగర్

వెంకటరమణపద్మావతి - కాచిగూడ
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి
కోనార్క్ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
ముక్తాసెన్సేషన్ - ఖైరతాబాద్

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
వైజయంతి ఎ/సి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అలంకార్ - లంగర్‌హౌస్
విజేత 70 ఎ/సి - బోరబండ
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ ఎ/సి - బాలాపూర్
VLS శ్రీదేవి - చిలకలగూడ
ముక్తా 35 ఎ/సి - అబిడ్స్
సాయిపూజ - సూరారం
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
స్వప్న ఎ/సి - కాటేదాన్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
గణేష్ ఎ/సి - శంషాబాద్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్

వరంగల్ జిల్లా
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
పివిఆర్‌యస్2 - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
SVC పూర్ణశ్రీ - హన్మకొండ
SVC దేవి 70 ఎ/సి - జనగాం
భవాని ఎ/సి - కాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
జయ డీలక్స్ ఎ/సి - పరకాల
ASIAN రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు

ఖమ్మం జిల్లా
SVC శ్రీతిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
ఉదయభాస్కర్ - భద్రాచలం
శ్రీసాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర - మణుగూరు
కకాంజలి ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర

కరీంనగర్ జిల్లా
మమత ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తశ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
పంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
యస్.ఆర్ శ్రీనివాస - మంథని
ఏషియన్ సాయికృష్ణ - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల

అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళీ డీలక్స్ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్

నిజామాబాద్ జిల్లా
లలిత మహల్ - నిజామాబాద్
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ

మహబూబ్‌నగర్ జిల్లా
AVD తిరుమల-మహబూబ్‌నగర్
ASIAN శ్రీనివాస - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
SVC మల్లీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం ఎ/సి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - వైజ
SVC వెంకటేశ్వర - ఆమన్‌గల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
రాఘవేంద్ర ఎ/సి - మక్తల్

నల్గొండ జిల్లా
SVC నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర ఎ/సి - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట్
తిరుమల మల్టీప్లెక్స్ - సూర్యాపేట్
ASIAN శ్రీనివాస - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
వసుంధర ఎ/సి - భువనగిరి

వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ ఎ/సి - దేవరకొండ
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
హుజుర ఎ/సి - చిట్యాల్

ఆదిలాబాద్ జిల్లా
నటరాజ్ 70 - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
ASIAN శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
మహాసంది ఎ/సి - లక్షెట్టిపేట
రాఘవేంద్ర ఎ/సి - జన్నారం

మెదక్ జిల్లా
పినిమ్యాక్స్ ఎ/సి - మెదక్
ASIAN బాలాజీ ఎ/సి - సిద్దిపేట్
ఎస్ పినిమాస్ (పిశార) - సంగారెడ్డి
జ్యోతి ఎ/సి - సదాశివపేట్
ASIAN మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ 70 ఎ/సి - గజ్వేల్
సాయిడీలక్స్ ఎ/సి - నర్సాపూర్

రంగారెడ్డి జిల్లా
పినిమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
SVC శ్రీతిరుమల - తాండూర్
శ్రీభవాని ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మావతి ఎ/సి - రాయచూరు
మ